ప్రజాశక్తి

సోమవారం 1 మే 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

నేడు మే డే

కొనసాగుతున్న శ్రమ దోపిడీ

కొరవడిన జీవన భద్రత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మేడే కార్మిక వర్గానికి ఒక స్ఫూర్తిని ఇచ్చే రోజు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా మే డే ఉత్సవాల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా కార్మికులు, కార్మిక సంఘాలు సన్నద్ధమయ్యాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గత కొన్నేళ్లుగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ స్థంస్థలను కాపాడాలని, ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల స్థానంలో 4 కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ పూర్వపు కార్మిక చట్టాలను యథాతథంగా అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎనిమిది గంటల పని, అసంఘటిత రంగ కార్మికులు, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైరు అయిన తరువాత రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలన్నసుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని పోరాటాలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కార్మికులకు ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాల కోసం కార్మిక సంఘాలు అవిశ్రాంతంగా పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు, శ్రామిక మహిళలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, కాంట్రాక్టు కార్మికులు, ఔట్ సోర్సింగ్‌సిబ్బంది,భవన నిర్మాణ కార్మికులు, చేనేత కార్మికులు, స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లుల కార్మికులు,ఉపాధి పనుల్లో పాల్గొంటున్న వ్యవసాయ కార్మికులు, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు, నాపరాయి కార్మికులు, బీమా కంపెనీల ఉద్యోగులు,ఆర్‌టిసి కార్మికులు, మిర్చి యార్డు ముఠావర్కర్లు, సున్నం కార్మికులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న సుశిక్షితులైన కార్మికులు తమ హక్కుల సాధన కోసం గత కొన్ని సంవత్సరాలు పోరాటాలు కొనసాగిస్తున్నారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడుల ఉపసంహరణ విధానాలకు వ్యతిరేకంగా గత నాలుగేళ్లుగా పోరాటాలు జరుగుతున్నాయి.

వెట్టి చాకిరి, శ్రమ దోపిడీ ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూడా యథేశ్చగా కొనసాగుతోంది. శాశ్వత నియామకాల సంఖ్య తగ్గించి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు నియామకాలను గణనీయంగా పెంచారు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్నా వీరికి కనీస నిబంధనలు అమలు కావడం లేదు. ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకుండా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పేరుతో నియామకాలు చేపట్టడం వల్ల ఉద్యోగ భద్రత కొరవడింది. జిల్లాలో దాదాపు ఏడు వేల మంది ఔట్‌సోర్సింగ్, మరో ఆరు వేల మంది కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్నారు. కొన్ని

2లో

3న దుగ్గిరాలలో పసుపు రైతుల రాష్ట్ర సదస్సు

5లో

జిల్లాలో వాడవాడలా మేడే జెండాలు ఆవిష్కరించాలి : సిపిఎం

5లో



మానవత స్వచ్ఛంద సంస్థకు విరాళం అందచేస్తున్న అపెక్స్ డైరెక్టర్, తదితరులు

అపెక్స్ ఆంగ్ల భాషా సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-గుంటూరు :గత 27 ఏళ్ల క్రితం జిల్లాలో ఆంగ్ల భాష నైపుణ్యాల బోధన కోసం శిక్షణా సంస్థను ఏర్పాటు చేసి 30 వేల మందికిపైగా విద్యార్థులను దేశ విదేశాల్లో స్థిరపడేలా చేసిన అపెక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ ఆంగ్లభాష సేవలు అభినందనీయమని మానవతా వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేటలోని అపెక్స్ ఇన్స్టిట్యూట్ 27వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.డాక్టర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లభాష ప్రపంచ భాషగా మారిన నేపథ్యంలో విద్యార్థులకు ఆ భాషా నైపుణ్యాలను నేర్చుకోవటం తప్పనిసరి అయ్యిందన్నారు. బాపట్ల క్రైమ్ డిఎస్పి గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాలు సాధించుకునేందుకు కషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిజాయితీగా సామాజిక సేవలు అందిస్తున్న మానవతా స్వచ్ఛంద సంస్థకు డిఎస్ఆర్ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా అపెక్స్ నాగేశ్వరరావు డైరెక్టర్ నాగేశ్వరరావు రూ.50 వేలు విరాళం అందచేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్ని జ్ఞాపికలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ.రామానుజులరెడ్డి, ఏఎన్ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పావులూరి శ్రీనివాసరావు, గుంటూరు మానవతా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, ప్రముఖ ఆడిటర్ దామచర్ల శ్రీనివాసరావు, మద్దినేని సుధాకర్, అపెక్స్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కొత్తపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ అస్తవ్యస్తం : ఆలపాటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఆదివారం గుంటూరు టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కమిషన్ల కోసం బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారని విద్యార్థుల ట్యాబ్‌లలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవినీతి జరిగిందన్నారు. రూ.8 వేల ట్యాబ్‌లను రూ.13,500కి కొనుగోలు చేశారని చెప్పారు. తీరా ఇప్పుడు ఈ ఒప్పందం రద్దు చేశారని అన్నారు. పాఠశాల విలీనం, ఎయిడెడ్ విద్యా సంస్థల తొలగింపు వల్ల 10 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డ్రాప్ అవుట్స్ పెరిగారని అన్నారు. ఉన్నత పాఠశాలల స్థాయి పెంచి కళాశాలలను ఏర్పాటుచేసినా ఇంటర్ స్థాయిలో ఎవ్వరికి సౌకర్యాలు, తగిన అధ్యాపకులు లేరని అన్నారు. రాజకీయ కక్ష సాధింపులతో గత ప్రభుత్వ హయంలో చేసిన ఎన్నో నిర్ణయాలు రద్దు చేసి పాలన అంతా అస్తవ్యస్తంగా చేశారని అన్నారు. నీటి పారుదల రంగంలో తగిన కేటాయింపులు లేవని అన్నారు. కోడికత్తి కేసు, వివేకానందరెడ్డి హత్య కేసుల్లో టిడిపికి సంబంధం లేకపోయినా నాలుగేళ్లుగా అబద్దాలు ప్రచారం చేశారని తీరా ఇప్పుడు అసలు విషయం బయటపడే సరికి తమ కుటుంబ సభ్యులను రక్షించుకునేందుకు ఢిల్లీ చుట్టూ చక్కలు కొడుతున్నారని అన్నారు. అవినాష్ అరెస్టు తరువాత పరిణామాలపై తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు మొదలు అయ్యాయని అన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, టిడిపి నాయకులు కోవెలమూడి నాని, నశీర్ అహ్మద్,పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సుల ప్రమాదాల నివారణకు కృషి

బస్సులలో పరిశుభ్రతకు ప్రాధాన్యం -117 బస్సుల ఆధునికీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్‌టిసి బస్సుల ద్వారా ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రాంతీయ డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ నర్రా శ్రీనివాసరావు తెలిపారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో ఉన్న అన్ని డిపోల్లో ప్రమాదాలు జరగకుండా నిత్యం బస్సుల సామర్థ్యంపై పరిశీలన జరుగుతున్నట్టు చెప్పారు. ఆర్‌టిసి బస్సులను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా గ్యారేజిల నిర్వహణ జరుగుతోందని ఆయన తెలిపారు. 'ప్రజాశక్తి ప్రతినిధి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు?

మూడు జిల్లాల పరిధిలో డిపో మేనేజర్లు, ఇంజినీరింగ్, గ్యారేజి సిబ్బంది ప్రతి రోజు, ప్రతి బస్సు ఫిట్‌మెంట్‌ను పరిశీలిస్తారు. లోపాలు ఏమైనా గుర్తిస్తే బయటకు పంపరు. రోజువారీ సాధారణ తనిఖీలతో పాటు ప్రతి వారం, ప్రతి నెలకు, మూడునెలలకు రిపేర్లు చేస్తుంటాం. ఈ విషయంలో డిపో మేనేజరు, మెకానికల్ ఇన్‌ఛార్జిలు తనిఖీలపై శ్రద్ధ పెడతారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు ఎప్పటికప్పుడు తగిన శిక్షణ ఇస్తుంటాం. డ్రైవింగ్ నిర్లక్ష్యం, ప్రమాదాలకు గురిఅవుతున్న సందర్భంలో, నడవడిక సరిగా లేకపోవడాన్ని గుర్తించి అందుకు నిష్ణాతులైన సీనియర్ల ద్వారా శిక్షణ ఇప్పిస్తాం. గత కొంతకాలంగా మూడు జిల్లాల పరిధిలో ఎలాంటి ప్రమాదాలులేవు. చలి కాలంలో మంచువల్ల కొన్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. కానీ ఇటీవలకాలంలో ఆర్‌టిసి బస్సుల వల్ల ఎటువంటి ప్రమాదాలు నమోదు కాలేదు.

డ్రైవర్లకు విశ్రాంతి విధానం ఎలా ఉంటుంది?

వారానికి ఆరు రోజులు పనిచేస్తే రోజుకు 8 గంటలు డ్యూటీ ఇస్తారు. అంతకన్నా ఎక్కువ సమయం కేటాయిస్తే రోజు మార్చి రోజు డ్యూటీ ఇస్తారు. డ్రైవర్లకు తగిన విశ్రాంతి తప్పని సరిగా ఇస్తాం. 400 కిలో మీటర్ల కన్నా ఎక్కువ డ్యూటీ చేస్తే వెంటనే ఒక రోజు శెలవు ఇస్తాం.



బస్సుల పరిశుభ్రత ఎలా ఉంది?

నిత్యం బస్సులను శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటున్నాం. శుభ్రతకు అధికప్రాధాన్యత ఇస్తున్నాం. ఇందుకు తగిన సిబ్బంది ఉన్నారు. గ్యారేజిల్లో మెకానికల్ సెక్షన్‌లో శాశ్వతప్రాతిపదికన ఉద్యోగులు పనిచేస్తారు. క్లీనింగ్ సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో చేయిస్తున్నాం. మొతం 15 డిపోల పరిధిలో 15 గ్యారేజిలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాం.



నర్రా శ్రీనివాసరావు
డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్

జిల్లాలో బస్సుల ఆధునీకీకరణ జరుగుతుందా?

ఇటీవల 117 బస్సులను ఆధునీకీ కరించారు. ఆర్డినరీ బస్సులను అల్ట్రా డీలక్సు, ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సు లుగా ఆధునీకీకరించారు.92 అద్దె బస్సు లను నాన్ ఎసి స్లీపర్ బస్సులుగా మార్చాం. ప్రస్తుతం దూరప్రాంతాల బస్సులలో సీట్లు, బెర్తులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నాం.బెర్తులకు కూడా డిమాండ్ పెరుగుతోంది.

ఎలక్ట్రికల్ బస్సులు వచ్చే అవకాశం ఉందా?

మూడు జిల్లాల పరిధిలోని 15 డిపోల నుంచి ఆర్‌టిసి యాజమాన్యానికి ప్రతిపాదనలు పంపాం. ఈ అంశం యాజమాన్యంపరిశీలనలోఉంది.

ముందస్తు పన్ను వసూళ్లు రూ.50 కోట్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థకు రూ.50 కోట్లు ముందస్తు పన్నుగా వసూలు అయ్యిందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.101 కోట్ల డిమాండ్‌లో రూ.50 కోట్ల వసూళ్లతో జిఎంసి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పన్ను రాయితీని నగర ప్రజలు సద్వినియోగం చేసుకున్నారన్నారు. పన్ను చెల్లింపుదార్లు, జిఎంసి నగరపాలక సంస్థ రెవెన్యూ సిబ్బంది, అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత సంవత్సరం ముందస్తు పన్ను రూ.35.45 కోట్లు వసూళు జరిగిందని, ఈ ఏడాది నిర్దేశిత లక్ష్యాలను అధికమించామని తెలిపారు. రెవెన్యూ వసూళ్ళపై సంబందిత అధికార, సిబ్బందితో నిరంతరం సమీక్షిస్తూ, వసూళ్లకు లక్ష్యాలను నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసి, ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలిపారు. అలాగే గ్రూప్ మెసేజ్, మీడియా మరియు వాల్ పోస్టర్స్ ద్వారా ముందస్తు పన్ను చెల్లింపు రాయితీ పై ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు.

నేడు మే డే

(మొదటిపేజీ తరువాయి)

శాఖల్లో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారు. వీరిని రోజుకు 10 నుంచి 12 గంటల పాటు ఉద్యోగం చేయిస్తున్నారు.అలాగే వివిధ ప్రయివేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ విధులు నిర్వహించే పరిస్థితులు ఉన్నాయి. ఎనిమిది గంటల పని విధానం చాలా సంస్థల్లో అమలు కావడం లేదు. మార్కెటింగ్ రంగంలో 16 గంటల పనివిధానం కొనసాగుతోంది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండటం, అసంఘటిత రంగ కార్మికులు పెరగడం వల్ల కార్మిక ఉద్యమాలు బలపడకుండా ప్రభుత్వాలు జాగ్రత్త పడుతున్నాయి. ప్రపంచీకరణ, సామ్రాజ్య వాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీల ఆధిపత్యంతో శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనపై ప్రతిఘటించేందుకు ఉద్యోగులు, కార్మికులు ఎప్పటికప్పుడు సన్నద్ధం అవుతూనే ఉన్నారు. ఆర్‌టిసిలో ఎక్కువ మంది 12 గంటలు ఉద్యోగం చేయాల్సి వస్తోంది. ఎనిమిది గంటల పనివిధానం అమలు కావడం లేదు. డ్రైవర్ల కొరత ఏర్పడినప్పుడు డబల్ డ్యూటీపేరుతో విశ్రాంతి లేకుండా 16 గంటలు పనిచేయిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రైయివేటు దుకాణాలు, వ్యాపార సంస్థల్లో పనిచేసే వారు కనీసం 12 గంటలు విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు కొన్ని వ్యాపార సంస్థలు పనిచేస్తున్నారు. ఆయా సంస్థలు,దుకాణాలు మూసివేసే వరకూ విధులు నిర్వహించక తప్పని స్థితి నెలకొంది. జిల్లాలోని పత్తి, పొగాకు,మిర్చి వ్యాపారంలో వందలాది మంది కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరికి కనీస భద్రత కొరవడింది. ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయల ఆదాయం కల్పిస్తున్నా మైనింగ్ కార్మికులకు తగిన భద్రత కల్పించడం లేదు. క్వారీ, సున్నపు బట్టీలు, నాపరాయి కార్మికుల భద్రత గాలిలో దీపంలా మారింది. జిల్లాలో చేనేత కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారింది. హ్యాండ్ లూమ్ రంగాన్ని పవర్ లూమ్ వస్త్రాలు చిన్నాభిన్నం చేస్తున్నాయి. మునిసిపాలిటీలు, పంచాయతీల తదితర విభాగాల్లో శానిటేషన్, ఇతర నిర్వహణ పనులన్నీ ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల వీరి వద్ద పనిచేసే వేలాది మంది కార్మికులకు తగిన భద్రత లేదు. ప్రధానం జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల భద్రత కూడా అంతంతమాత్రంగా ఉంది. విద్యుత్ పనులన్నీ కాంట్రాక్టు కార్మికులే నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్‌ల నిర్వహణలో కూడా కార్మికులకు కీలక భూమిక పోషిస్తున్నారు. వ్యవసాయ కార్మికులకు కూడా పూర్తిస్థాయిలో నెలకు 25 రోజులు పనులు దొరకటం లేదు. కార్మికులకు ప్రభుత్వం ఇటీవల అమలు చేస్తున్న వైఎస్సార్ ఉచిత బీమా సదుపాయం కొంత మందికి ఉపయోగపడుతున్నా ఈ సదుపాయంపై ఆయా శాఖల అధికారులు కార్మికులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించలేకపోతున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

సౌత్ డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన మహబూబ్ బాషా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :గుంటూరు సౌత్ డివిజన్ నూతన డిఎస్‌పి మహమ్మద్ మహబూబ్ బాషా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌత్ డివిజనులో శాంతి భద్రతల పరిరక్షణకు కీలక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే అసాంఘిక. శక్తులను. యెట్టి పరిస్థుతులలో ఉపేక్షించేది లేదన్నారు.గుంటూరు సౌత్ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందిస్తామన్నారు.

వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి: ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఈత నేర్పే శిక్షణా శిబిరం ఆదివారం ఉదయం ప్రముఖ పారిశ్రామిక వేత్త గోకరాజు గంగరాజు గెస్ట్‌హౌస్‌లోని స్విమ్మింగ్ ఫూల్‌లో ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ ఈత నేర్చుకోవడానికి వచ్చిన పిల్లలక ఆశీస్సులు తెలియజేశారు. మక్కువతో పంపించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు వ్యాయామ చర్య అయిన ఈత నేర్చుకోవాలన్నారు. దీని వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. తమ మీద తమకు సెల్ఫ్ కాన్ఫడెన్స్ పెరుగుతుందని, ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రమాదాల సమయంలో తమను తాము కాపాడుకోవడమే కాకుండా ఇతరులను రక్షించడానికి కూడా ఈత ఉపయోగపడుతుందని చెప్పారు. శరీర దారుఢ్యంతో పాటు బుద్ధి కుశలత పెరుగుతుందని, చదువుల్లో ఏకాగ్రత, పట్టుదల తమ లక్ష్యాన్ని సాధించడానికి దోహదపడతాయని వివరించారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగపూడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎల్.రామకృష్ణ, కార్యదర్శి ఎం.నరసరాజు, సహాయ కార్యదర్శి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, కోశాధికారి వెంకట సుబ్బారావు, ఈవెంట్ కన్వీనర్ వెంకటరెడ్డి, కమిటీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రేమతత్వమే సాహిత్యం అంతిమ లక్ష్యం



కరీముల్లాను సన్మానిస్తున్న రచయితలు

ప్రజాశక్తి-గుంటూరు

తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల వాదాలున్నప్పటికీ అంతిమంగా కవుల లక్ష్యం మంచితనం, మానవత్వమేనని సుప్రసిద్ధ కవి, ఆంధ్రప్రదేశ్ ముస్లిం రచయితల సంఘం వ్యవస్థాపకులు షేక్.కరీముల్లా పేర్కొన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం, డాక్టర్ పట్టాభి కళాపీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బ్రాడీపేటలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో శ్రీశ్రీ జయంతి-మేడే సందర్భంగా 'కవిమిత్రుల కలయిక- కవి సమ్మేళనం' కార్యక్రమం జరిగింది. కరీముల్లా మాట్లాడుతూ ప్రేమను, ప్రేమతత్వాన్ని మించిన గ్రంథం కానీ, మత గ్రంథం కానీ లేదన్నారు. నేడు సాహిత్యరంగంలో ప్రేమతత్వం కంటే ఇగోయిజమే ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ముక్కలవుతున్న సమాజాన్ని కలిపికుట్టాల్సిన సాహిత్యరంగమే దురదృష్టవశాత్తూ కులాలుగా మతాలుగా చీలిపోతున్న విపత్కర పరిస్థితుల్ని చూడాల్సివస్తుందన్నారు. సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ తెలుగుభాష అంతరించిపోతున్న తరుణంలో కవులు, రచయితలు భాషకోసం ఉద్యమాలు చేయాల్సి వుందన్నారు. రచయిత, కవి డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ శ్రీశ్రీ అనే రెండక్షరాలు సమసమాజ నిర్మాణానికి ఎక్కుపెట్టిన రెండు బాణాలని, సమాజాన్ని నిరంతరం కాపలా కాసే రక్షణకవచాలు అన్నారు. కార్యక్రమంలో 'కాలంసాక్షిగా' షేక్ అబ్దుల్ హకీమ్ రాసిన అబాబీలు నూతన కవితా ప్రక్రియ పుస్తకాన్ని సుప్రసిద్ధ కవయిత్రి షేక్ బషీరున్నీసాబేగం సమీక్షించారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్, బండారు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



సినీ దర్శకులు వాసుకు పురస్కారాన్ని అందిస్తున్న తేజస్విని

ఎన్టీఆర్ శతాబ్ది చలన చిత్ర పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-తెనాలి : మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక నాజరుపేటలోని ఎన్వీఆర్ కన్వెన్షన్‌లో ఎన్టీఆర్ శతాబ్ది చలన చిత్ర పురస్కారాలను అందించారు. ఆలపాటి అధ్యక్షతన జరిగిన పురస్కార ప్రధానోత్సవ సభలో తొలుత డాక్టర్ కాలారి శ్రీదేవి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కారాలను సిని కథానాయిక భారతి విష్ణువర్ధన్, ఎన్టీఆర్ పర్సనల్ మేకప్‌మేన్ పీతాంబరం తరఫున ఆయన తనయుడు, సినీ దర్శకులు వాసుకు అందించారు. నటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ కుమార్తె తేజస్విని, బాలకృష్ణ అల్లుడు, వైజాగ్ గీతమ్స్ విధ్యాసంస్థల అధినేత ఎమ్ భరత్ చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. అలాగే ఎన్టీఆర్ అభిమాని పురస్కారాన్ని అధ్యాపకురాలు పాటిబండ్ల జ్యోతికి అందించారు. తేజస్విని మాట్లాడుతూ ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పరస్కార ప్రధానోత్సవ సభలో పాల్గొనే అవకాశం దక్కటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సభలో ఎమ్మెల్సీ అశోక్‌బాబు, కొండపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి, రచయిత మలినేని పెరుమాళ్, చెన్నాపురి తెలుగు అకాడమి మేనేజింగ్ ట్రస్టీ సంజీవరావు, ఏవిరమణ ప్రసంగించారు.

ఐకానిక్ సింబల్‌గా ఎన్‌టిఆర్ స్టేడియం : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్‌టిఆర్ స్టేడియంను సకల హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, గుంటూరు నగరానికే ఐకానిక్ సింబల్‌గా మారుస్తామని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ఆదివారం స్టేడియం అభివద్ధిపై సంబంధిత అధికారులు, వాకర్స్, కాంట్రాక్టర్లతో అప్పిరెడ్డి సమీక్షించారు. స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు పడినా వాకింగ్ ట్రాక్ పై చుక్క నీరు కూడా నిలబడకుండా ఉండేలా శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలని కోరారు. ఇదంతా ప్రణాళికాబద్ధంగా జరిగేందుకు వీలుగా కిషోర్ నేతత్వంలో ఒక కమిటీగా ఏర్పడాలని లేళ్ళ అప్పిరెడ్డి సూచించారు. త్వరలోనే ప్రజలందరి ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వసతులతో ఎన్టీయార్ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుందన్నారు. తిరుపతిలో జరగనున్న సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎన్టీయార్ స్టేడియం అథ్లెటిక్స్ క్రీడాకారులకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, డిప్యూటీ కమిషనర్ చెరువు శ్రీనివాస్, లాఫింగ్ క్లబ్ అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకష్ణ (ఆచారి), షేక్ రోషన్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామా పెయింట్స్ అధినేత నగేష్, వ్యాపారవేత్తలు నల్ల ఆంజనేయులుపాల్గొన్నారు.

అసమానతలు రూపు మాపేందుకు శ్రీశ్రీ కృషి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి: తెలుగు సాహిత్యంలో మహాకవి శ్రీశ్రీ అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్ పేర్కొన్నారు. మహాకవి శ్రీశ్రీ 113 వ జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం నగరంలోని ఓ హోటల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ -జాషువా -పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవి, పాత్రికేయుడు బి.విల్సన్ అధ్యక్షతన శ్రీశ్రీ చిత్రపటానికి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి డొక్కా మాట్లాడుతూ నేడు దేశం ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక రుగ్మతలకు మహాకవి శ్రీశ్రీ నాడే తన కవిత్వంలో పరిష్కారం చూపాడని వివరించారు. కవి ఎస్.ఎం.సుభాని, కళాకారులు బాబురావు, నామతోటి ఉదయ శంకర్, భీమ్ సేన సేవా తల రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, బండారు సురేష్ బాబు, బత్తుల కోటేశ్వరరావు, రేపటి రామకష్ణారెడ్డి, మహిళా నాయకులు ఝాన్సీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్:రోడ్డు ప్రమాదంలో తల్లి, కూతురు గాయపడిన సంఘటన మండలంలోని సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పొనుగుపాడు గ్రామానికి చెందిన పిల్లి మేరీ మాత బాలిక మౌనికలు సత్తెనపల్లి తాలూకా సెంటర్లో అచ్చంపేట వెళ్ళేందుకు కూతుర్ని తీసుకుని రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. గాయపడిన క్షతగాత్రులను ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ప్రజాశక్తి- మేడికొండూరు : ఇంటిపై నుండి జారి కిందపడి తీవ్ర గాయాలైన మహిళ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మండలంలోని వరగాని గ్రామానికి చెందిన మాగులూరి కళ్యాణి(22). శనివారం తమ ఇంటి పైకి ఎక్కింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో ఇంటి పై నుండి కిందకు పడిపోయింది. కళ్యాణికి తీవ్ర గాయాలయ్యాయి .స్థానికులు ఆమెను గుంటూరు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఎస్.ఓ.పి.నెం:27/2023

బిట్వీన్:
కలవకొలను వెంకట వంశీకృష్ణ, తండ్రి.లేటు సుబ్బారావు, నివాస డోర్ నెం:11-46/1, స్వర్ణాజీనగర్, తాడికొండ(పోస్ట్& మం) గుంటూరు జిల్లా. ...పిటీషనరు
మరియు
1)కలవకొలను వెంకట అనిల్ కుమార్, తండ్రి.లేటు సుబ్బారావు,
2) కలవకొలను శ్రీలక్ష్మి, భర్త.లేటు సుబ్బారావు, ఇరువురి నివాస డోర్ నెం:11-46/1, స్వర్ణాజీనగర్, తాడికొండ(పోస్ట్& మం) గుంటూరు జిల్లా.
3)ది బ్రాంచి మేనేజర్,ఎల్.ఐ.సి,సిబి-2,3/5, విద్యానగర్,గుంటూరు ...రెస్పాండెంట్లు

పై నెంబరు ఓ.పి.లోని పిటీషనరు సదరు ప్రతివాదులపై సక్సెషన్ సర్టిఫికేట్ కొరకు పిటీషన్ ను దాఖలు చేయగా సదరు కోర్టు వారు ప్రతివాదులకు నోటీసు నిమిత్తముగా ది:08-05-2023 నకు వాయిదా వేసియున్నారు. సదరు ప్రతివాదులకు గాని,లేదా ఎవరికైనా సదరు ఓ.పి.పై ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ది:08-05-2023న ఉదయం.10-30 గం.లకు పైతెల్పిన కోర్టులో స్వయముగా గాని లేదా అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల ఎటువంటి అభ్యంతరములు లేవని తీర్మానం చేయుదురని యిందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది:08-05-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.గంగాధర రావు,
డా.సిహెచ్.శ్రీనివాస రావు,
యల్.గోప్య,
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
పాత గుంటూరు, గుంటూరు.
సెల్: 9000839613, 9491587101.

బిజెపిని మళ్లీ అధికారంలోకి రానీయొద్దు

- ప్రచార భేరి ముగింపు సభలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు
- ప్రజా వ్యతిరేక విధానాల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం
- వత్తాసు పలుకుతున్న అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన
- కలిసి వచ్చే పార్టీలను కలుపుకుపోతాం


నరసరావుపేట ముగింపు సభలో మాట్లాడుతున్న గుంటూరు విజయ కుమార్

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రజా వ్యతిరేక విధానాలను అవలం బిస్తూ, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ రైతులు, ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్రం లోని బిజెపి ప్రభుత్వాన్ని మరోసారి అధి ,కారంలోకి రాకుండా అడ్డుకోవడమే వామ పక్షాల లక్ష్యమని సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శిలు గుంటూరు విజయ్ కుమార్, ఎ.మారుతీవరప్రసాద్‌లు అన్నా రు. ప్రధాని మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు సిపిఎం,సిపిఐ చేపట్టిన ప్రచార భేరి ముగింపు సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం సమా వేశం నిర్వహించారు. సమావేశానికి సిపిఎం, సిపిఐ పట్టణ కార్యదర్శిలు షేక్ సిలార్ మసూద్, వై.వెంకట్ లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా పని చేసేందుకు ముందుకు వచ్చే రాజకీయ పార్టీలను కలుపుకొని ముందుకు సాగుతామని అన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, చేస్తున్న ద్రోహాలను ప్రజ లకు, యువతకు వివరించి, వారిలో ప్రశ్నించేతత్త్వం, పోరాట పటిమ అల వర్చ డమే ధ్యేయంగా 'ప్రచారభేరి' కొన సాగిం దని చెప్పారు. కర్ణాటకలో ఎన్నికలు సమీ పిస్తున్న నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసం అప్పర్ భద్ర ప్రాజెక్ట్ రూ.5,300 కోట్లతో నిర్మాణం చేస్తామని, జాతీయ ప్రాజెక్ట్‌గా హోదా కల్పిస్తామని ప్రధాని ప్రకటించినా, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కేసుల భయంతో ప్రశ్నించలేక మిన్నకుండిపోయారని విమ ర్శించారు. టిడిపి, జనసేన కూడా ప్రశ్నిం చలేకపోయాయని అన్నారు. ఇది రాష్ట్ర భవిష్యత్‌ను మోడీకి తాకట్టు పెట్టడం కాదా అని ప్రశ్నించారు. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తే శ్రీశైలం నాగార్జునసాగర్‌కు నీరు వచ్చే పరిస్థితి లేదని, దీంతో ఉమ్మడి గుం టూరు, ప్రకాశం జిల్లాల రైతులకు ప్రజలకు సాగు,తాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవు తాయన్నారు. ఇంటి,నీటి,చెత్త పన్నులతో పాటు విద్యుత్, బస్సుఛార్జీలు పెంచారని సామాన్య ప్రజలు బతకడం ప్రశ్నార్థకం చేశారని మండి పడ్డారు. బటన్ నొక్కుతున్నా, పథకాలు నేరుగా ఇచ్చేస్తున్నా అంటున్న ముఖ్యమంత్రి, బిజెపికి అను కూలంగా వ్యవహరిస్తూ ఒక్కో కుటుం బానికి ఏడాదికి రూ 60 వేల నుండి రూ.70 వేల వరకు అదనంగా భారాలు మోపారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించక పోతే భారత దేశ రాజ్యాంగ ప్రతిష్ట, ప్రజా స్వామ్యం మంట కలిసి పోయే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లౌకికవాద పార్టీలని చెప్పుకునే టిడిపి, వైసిపి, జనసేనలు మోడీకి వంగి వంగి వందనాలు చేయడం చూస్తుంటే రాష్ట్ర ప్రతిష్ట దిగజారిపోతోందని మండి పడ్డారు. దేశ,రాష్ట్ర ప్రజల ప్రయో జనాల కోసం వామపక్షాలు ఎటువంటి పోరాటాని కైనా సిద్ధంగా ఉన్నాయని, ప్రజల మద్దతు తెలపాలని కోరారు. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు నిర్బంధాలతో గొంతు నొక్కు తున్నారని, రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల సీట్లు ఇస్తున్నా దళిత నాయ కులపై అగ్రవర్ణాల పెత్తనం పోలేదని విమర్శించారు. వామపక్షాలు చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు కావాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి శివ కుమారి మాట్లాడుతూ బిజెపి ఎంపి లైంగిక వేధింపులు తాళలేక మహిళా క్రీడాకారులు ఢిల్లీ నడి బొడ్డున నిరసన చేస్తున్నా పట్టించుకోక పోగా, అత్యాచారాలు జరగడం సహజమని బిజెపి మహిళా ఎంపి మాట్లాడడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఎం నాయకులు కె. రామారావు, టి.పెద్దిరాజు, కె.నాగేశ్వర రావు, కె.ఆంజనేయులు, సుభాష్ చంద్ర బోస్, హుస్సేన్, రబ్బానీ,సుభాని, నాగ రాజు, నాగేశ్వరరావు, గురవయ్య సిపిఐ నాయకులు యు.రంగయ్య, గౌస్, యు రాజు, కృష్ణారెడ్డి, ఎఐఎస్ఎఫ్ విద్యార్థులు వామపక్షాల సానుభూతిపరులు పాల్గొ న్నారు.

ప్రజాశక్తి-క్రోసూరు : స్థానిక ఆమంచి విజ్ఞాన కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు ఆవుల ఆంజనేయులు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుం టూరు విజయ కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నోట్ల రద్దు , జీఎస్టీ పేరుతో సామాన్య ప్రజల దగ్గర నుండి పన్నుల రూపంలో లక్షల కోట్లు వసూలు చేశారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అనంతరం సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ , సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడారు. సిపిఐ పెదకూరపాడు డివిజన్ కార్యదర్శి శ్రీనివాస రావు, జిల్లా కమిటీ సభ్యులు సుభాని, సిపిఎం నాయకులు హనుమంతరావు, పుల్లారావు, వెంకటేశ్వర్లు, సిపిఎం, సిపిఐ సభ్యులు సయ్యద్ హుస్సేన్, వెంకటేశ్వ ర్లు, యేసయ్య, మహేష్,పెద్దబ్బాయి పాల్గొన్నారు.


దాచేపల్లిలో ప్రచారం


క్రోసూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, వేదికపైన గుంటూరు విజయకుమార్ తదితరులు



మరణానంతరం శరీరం, నేత్ర దానం

- ముందస్తు అనుమతి పత్రం అందజేసిన సిపిఎం సీనియర్ నాయకులు

ప్రజాశక్తి-వినుకొండ

శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బోయపాటి వెంకటరాయుడు, సంద్రపాటి చలపతిరావు, భార్య సుశీల తమ మర ణానం తరం శరీరాన్ని వైద్య కళాశాలకు, కళ్ళను ఐ బ్యాంకుకు దానం చేశారు. ఇందుకు సంబంధించిన ముందస్తు అనుమతి పత్రాన్ని అమ్మ నేత్ర అవయవ శరీర ప్రోత్సాహకుల సంఘం గుంటూరు పల్నాడు జిల్లాల కోఆర్డినేటర్ చలపతిరావుకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమ మరణానంతరం అంత్యక్రియలు, ఆర్భాటాలు, కర్మకాండలు, వద్దని చెప్పారు. నేత్ర దానం ద్వారా అంధులకు ఉపయోగపడతాయని, భావి భారత వైద్య విద్యార్థులకు ఉపయోగార్థం తమ శరీరాన్ని దానం చేయడం జరుగుతుంద న్నారు. ప్రజలు ఎవరైనా ఈ విధమైన సంకల్పం ఉన్నవారు అమ్మ సంస్థను, పూర్తి వివరాల కోసం 9492081140 నంబరులో సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

నేత్రాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-రెంటచింతల



నేత్రా లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, వాటి పట్ల జాగ్రత్తలు పాటిం చాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని పెద కాకాని శంకర్ నేత్రాలయం డాక్టర్ సాయి స్నేహ కోరారు. స్థానిక వైఆర్ఎస్ హై స్కూల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర నేత్రా లయం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు 350 మందికి పరీక్షలు నిర్వహిం చగా, 222 మందికి శుక్లా లకు సంబంధించి శస్త్ర చికిత్సలు చేయాలని నిర్ణయించారు. వైద్య శిబిరంలో ఎన్. పెద్దబాబు, వై.వెంకట సైదయ్య, చిన్న బాబు, జి.జనార్దన్ రావు, డాక్టర్ బిపన్, డాక్టర్ మేఘన, సిబ్బంది పాల్గొన్నారు.

3న పసుపు రైతు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారమివ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - పెదనందిపాడు

అకాల వర్షాలకు దెబ్బతిన్న అన్ని పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని, మే 3న దుగ్గిరాలలో జరిగే పసుపు రైతు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఆదివారం పెదనందిపాడులో విశ్రాంత ఉద్యోగుల భవనంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పసుపు రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, గిట్టుబాటు ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో పసుపు ధర క్వింటాళ్ రూ.4500 నుండి రూ.5200 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, రూ.10వేలకు మద్దతు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి పసుపు పంటకు పెట్టుబడి రూ. 1,50,000 నుండి రూ.1,70,000 వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని, పసుపు విత్తన పరిశోధన సంస్థను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గుంటూరు జిల్లాలో మొక్కజొన్న పంటను ఈ సంవత్సరం 92,225 ఎకరాలలో సాగు చేశారని, మార్చిలో క్వింటాళ్ రూ.2200 ఉందని, ప్రస్తుతం రూ. 1700 నుంచి 1750 పడిపోయిందని తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాళ్‌కు రూ. 1962 ప్రకటించిందని, కనీసం ఆ ధరకైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటను


మాట్లాడుతున్న పాశం రామారావు

కొనాలని డిమాండ చేశారు. అకాల వర్షాలకు నాణ్యత దెబ్బతిన్న మిర్చి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న, శనగ, మిర్చి పంటలకు నష్టపరిహారం అందించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రబీలో పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, కాకుమాను మండల కార్యదర్శి కందుల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటశివరావు, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, ఎన్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వాడవాడలా మే డే జెండాలు ఆవిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ కార్మిక దినోత్సవం 'మేడే' సందర్భంగా వాడవాడలా అరుణపతాకాలను ఆవిష్కరించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశంరామారావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దీర్ఘకాలంగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తుంద న్నారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని, కార్మిక చట్టాలను, హక్కులను, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు కునేందుకు దీక్షాదినంగా మేడేను నిర్వహించాలని కోరారు.


మాట్లాడుతున్న డాక్టర్ రంగారావు

ఆర్‌విఆర్ అండ్ జెసిలో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీర్స్-అమరావతి రీజియన్ ఆధ్వర్యంలో ' హైడ్రోజన్-కెన్ ఇట్ బి ఏ సేవియర్ ఆఫ్ ది ఎర్త్ గ్లోబల్ వార్మింగ్' అనే అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. జాతీయ స్థాయి సదస్సుకు తమ కళాశాల వేదిక కావటం, దేశం నలుమూలల నుండే కాకుండా అమెరికా నుండి కూడా ప్రతినిధులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ప్రసిద్ధి చెందిన సైంటిస్టులు, ప్రొఫెసర్లు పాల్గొనటం ఆనందదాయకమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సదస్సులో యుఎస్ఎ ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏఎం కన్నన్, సిఎస్ఐఆర్ నేషనల్ కెమికల్ లేబొరేటరీ-పూణే డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సి.ఎన్.గోపీనాథన్, ఐఐటి ఢిల్లీ విసిటింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆర్ఆర్ సొండే, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఆర్ ఉదయన్, ఆన్‌లైన్ ద్వారా హైడ్రోజన్ ప్రాధాన్యతను వివరిస్తూ హైడ్రోజన్ సేకరణ, నిల్వ, దానిని వాడటం వల్ల భవిష్యత్‌లో వాతావరణ ఉష్ణోగ్రతలో మార్పుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వాతావరణంలో కార్బన్‌ను నిర్మూలించి, రానున్న 30, 40 సంవత్సరాలలో కాలుష్య రహిత వాతావరణాన్ని ఏర్పాటుకు తమ ముందున్న సవాళ్లను వారు తమ దేశంలో పేర్కొన్నారు. చెన్నై ఐఐటిఎం డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ప్రొఫెసర్లు డాక్టర్ జి.రంగారావు మాట్లాడుతూ భూమిపై ఉన్న జీవరాసులకు, మానవులకు ప్రమాదకరమైన అత్యధిక ఉష్ణోగ్రతను తగ్గించేందుకు హైడ్రోజన్ వాడకం ఏవిధంగా ఫలితాన్ని ఇస్తుందనే అంశాన్ని వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీర్స్- అమరావతి రీజియన్ సెంటర్ చైర్మన్ డాక్టర్ వి.గోవర్ధన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రదర్శనలుగా నాన్నా నే వచ్చేస్తా, రైతే రాజు

ముగిసిన వైఎస్సార్ నాటక కళాపరిషత్ ఆహ్వాన నాటిక పోటీలు

ప్రజాశక్తి-తెనాలి : వైఎస్సార్ నాటక కళాపరిషత్ జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. పట్టణానికి చెందిన పట్టణ రంగస్థల కళాకారుల సంఘం, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్స్ థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నాటికలు ఆద్యంతం ప్రేక్షకులను అలరించాయి. స్థానిక కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఈనెల 26 నుంచి ప్రారంభమైన నాటిక పోటీలలో మొత్తం ఎనిమిది నాటికలు ప్రదర్శించారు. నాటిక ప్రదర్శనల వేదికకు రోజుకో పేరును నిర్వాహకులు సూచించారు. తొలిరోజున సూపర్ స్టార్ కృష్ణ కళావేదిక, రెండో రోజున అద్దేపల్లి సుబ్బరామయ్య శాస్త్రి కళావేదిక, మూడో రోజున కళాతపస్వి కె.విశ్వనాథ్ కళావేదిక, చివరి రోజున పట్టణ రంగస్థల కళాకారుల సంఘం దివంగత కళాకారుల స్మారక వేదికగా నామకరణం చేశారు. తొలిరోజున విజయవాడకు చెందిన హర్ష క్రియేషన్స్ 'స్వర్ణ కమలాలు' నాటికను ప్రదర్శించారు. అలాగే 27న న ఏలూరుకు చెందిన హేలాపురి కల్చరల్ అసోసియేషన్ వారు 'మనసున మనసై', గుంటూరు అమరావతి ఆర్ట్స్ వారు 'ఐదు పదులు', సాతులూరుకు చెందిన నడింపల్లి వెంకటసుబ్బారావు మెమోరియల్ బృందం 'ఆనందమానందమాయే' నాటికలను, 28న గుంటూరు అమృతలహరి థియేటర్ ఆర్ట్స్' నాన్న నే వచ్చేస్తా', హైదరాబాద్‌కు చెందిన కళాంజలి బృందం 'రైతే రాజు', కట్రపాడు ఉషోదయా కళానికేతన్ వారు 'ప్రక్షాళన' నాటికలను, చివరి రోజున విజయవాడ మైత్రి కళానిలయం వారు 'ఇతిహాసం' నాటికను ప్రదర్శించారు.

ఉత్తమ ప్రదర్శనలుగా 'నాన్నా నే వచ్చేస్తా', రైతే రాజు..

నాలుగు రోజుల పాటు నిర్వహించిన నాటిక ప్రదర్శనలకు న్యాయ నిర్ణేతలుగా ఎ.నర్సిరెడ్డి, బొర్రా నరసయ్య, ప్రసాద్ రెడ్డి వ్యవహరించారు. నాటిక ప్రదర్శనల్లో ఉత్తమ


నాన్నా నే వచ్చేస్తా నాటికలో సన్నివేశం

ప్రదర్శనగా గుంటూరు అమృతలహరి థియేటర్స్ వారు ప్రదర్శించిన 'నాన్నా నే వచ్చేస్తా' నాటిక ఎంపికైంది. అలాగే ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా హైదరాబాద్ కళాంజలి వారు ప్రదర్శించిన రైతేరాజు, ఉత్తమ తృతీయ ప్రదర్శనగా విజయవాడ మైత్రి కళానిలయం వారి ప్రదర్శన 'ఇతిహాసం' నాటిక ఎంపికైంది. ఉత్తమ దర్శకులుగా రైతే రాజు నాటిక దర్శకులు కొల్లా రాధాకృష్ణ, ఉత్తమ రచన పురస్కారం నాన్నా నే వచ్చేస్తా నాటిక రచయిత టి.వెంకటేశ్వరరావు, ఉత్తమ నటుడుగా మనసున మనసై నాటికలో బాలసుబ్రహ్మణ్యం పాత్రధారి విజయకుమార్, ఉత్తమ నటి పురస్కారం నాన్నా నే వచ్చేస్తా నాటికలో సావిత్రి పాత్రలో నటించిన ఎస్.అమృత వర్షిణి దక్కించుకున్నారు. విజేతలకు ప్రదర్శనా పారితోషకానికి అదనంగా నగదు ప్రోత్సాహకాలు, షీల్డులు అందజేసి, నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు ఎం.సత్యనారాయణశెట్టి, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్స్ థియేటర్ అధ్యక్షులు ఆరాధ్యుల ఖన్నా, కొల్లిపర శ్రీ కళానిలయం అధ్యక్షులు బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఇతిహాసం నాటికలో సన్నివేశం


రైతే రాజు నాటికలో సన్నివేశం


ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో శ్రీకూర్మనాథ్, తదితరులు

జేఈఈ మెయిన్స్‌లో విజ్ఞాన్ విజయం

ప్రజాశక్తి-గుంటూరు

జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో 'విజ్ఞాన్' విద్యార్థులు విజయపరంపర కొనసాగిందని విజ్ఞాన్స్ సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఆయా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జె.మోహనరావు మాట్లాడుతూ డి.నీరజ్‌బాబు 99.21, జే.జితేంద్రమోహన్ 98.86, జీ.విష్ణువర్ధన్‌బాబు 98.66, ఎం.జస్వంత్ సాయి 97.51, ఎం.కవిత 97.27, ఎం.దిలీప్‌బాబు 95.85, ఎం.పవన్‌సాయి 95.42, ఏ.సంపత్ 95.27, ఎస్‌కే.ముజీర్ 95.18, ఎస్.శ్రీరామ్ 95.15, వై.ఈశ్వరసుమంత్ 94.96, ఏ.తరుణ్‌మాధవ్ 94.81, ఎం.వరుణ్ 94.75, జే.చంద్రశేఖర్ 94.37, బీ.ఓం సాయిచాంద్ 94.34, జే.వీరభద్ర 93.98, ఎం.రేవంత్ కిరణ్‌సాయి 93.73, కే.వెంకట శివప్రణయ్ 93.55, ఎన్.నాగమల్లేశ్వరరావ్ 93.01, సీహెచ్ కళ్యాణ్ రామిరెడ్డి 91.89, ఏ.లోకేష్ 90.59లు ఉత్తమ పర్సంటైల్‌తో రాణించారని వెల్లడించారు. అలాగే 95 శాతం పర్సంటైల్ పైన 10 మంది, 90 పర్సంటైల్‌కుపైగా 20 మంది సాధించారని పేర్కొన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర లావు రత్తయ్య, వడ్లమూడి, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జె.మోహనరావు, వై. వెంకటేశ్వరరావు విద్యార్థులు అభినందించారు.



విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఇంటర్‌లో మాస్టర్‌మైండ్స్‌కు అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థి ఎస్.సాయిప్రజ్ఞ జూనియర్ ఇంటర్ ఎంఇసిలో 500 మార్కులకుగాను 492 మార్కులతో సత్తా చాటిందని మాస్టర్ మైండ్స్ ఎంఇసి అడ్మిన్ అడ్వైజర్ నాళం శ్రీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మాట్లాడుతూ 491కిపైగా 6గురు, 490కిపైగా 12 మంది, 480కిపైగా 147 మంది, 450కిపైగా 430 మంది, 400 మార్కులుపైన 649 మంది సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో స్టేట్ టాప్ 10 మార్కులు సాధించిన వారు 109 మంది, స్టేట్ 20 మార్కులు సాధించిన వారు 224 మంది ఉన్నారన్నారు. అలాగే సీనియర్ ఇంటర్ ఫలితాల్లో టి.శశాంక్ వెయ్యి మార్కులకుగాను 982 మార్కులు సాధించాడని, 981 ఆపైన మార్కులు సాధించిన వారు 4గురు, 975కిపైగా మారుకలు 47 మంది, 950కిపైగా మార్కులు 900 మంది, సాధించారన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల పరిశీలకుడిగా కోటేశ్వరరావు

ప్రజాశక్తి - తుళ్లూరు



రాజధాని గ్రామం బోరుపాలెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ మెండెం కోటేశ్వరరావును కర్ణాటక రాష్ట్రం హెబ్బాల్ ప్రాంత ఎన్నికల పరిశీలకుడిగా ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ లిలోతియా నియమించారు. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరిగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని కొంతమంది నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులుగా నియమించింది. కాంగ్రెస్స్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగ చైర్మన్ సాకే శంకర్ నాయకత్వంలో కాంగ్రెస్స్ పార్టీ విజయానికి కృషి చేస్తామని కోటేశ్వరరావు చెప్పారు.



గ్రామ సచివాలయం భవనం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని పాటిబండ్లలో నూతనంగా రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రూ. 21.05 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయవ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని, వీటిని ఉపయోగించుకొని ప్రజలు లబ్ధిపొందాలని అన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రతి వల కురుస్తున్న వర్షాలకు పంటలను తీవ్రంగా నష్టపోయిందని నష్టపరిహారం ఇవ్వాల్సిన ప్రభుత్వం కనీసం రైతులను పలకరించిన పాపాన పోలేదని నరసరావుపేట పార్లమెంటేరియన్ తెలుగు రైతు రైతు సంఘం అద్యక్షులు వీరారెడ్డి అన్నారు. స్థానికంగా పడరీపురం లోని టిడిపి కార్యాలయంలో విలకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతాంగం పంట తీవ్రంగా నష్టపోయిందని ఆ పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను పలకరించిన పాపాన పోలేదన్నారు. కనీసం పంట నష్టపరిహార అంచనాలు తయారు చేయలేదని అన్నారు.ప్రభుత్వం రైతుల వద్ద మొక్కజొన్నను కొనుగోలు చేయకపోవడం చాలా దారుణమన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి వెంటనే మొక్కజొన్న రైతులకు మద్దతు ధరతో ప్రభుత్వం నుండి కొనుగోలు చేయాలని, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.



సినిమా పాటల పోటీల్లో విజేతలకు బహుమతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

చైతన్య కళా స్రవంతి 44వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు ఆదివారం నిర్వహించారు. స్థానిక సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో పాటల పోటీలు నిర్వహించారు. చైతన్య కళా స్రవంతి వ్యవస్థాపక అధ్యక్షులు పిలుట్ల రామారావు చిత్రపటానికి కళా స్రవంతి కార్యవర్గ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రాక్ ఆధారంగా కళాకారులు పాటలు పాడారు. సుమారు 30 మంది కళాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి నాదెండ్లకు చెందిన సిహెచ్ వెంకటేశ్వర్లు, ద్వితీయ బహు మతిని నర్సరావుపేటకు చెందిన పి.రవికుమార్, తృతీయ బహు మతిని గుత్తికొండకు చెందిన ఆర్.నాగరాజు కు అందజేశారు.

బాలేమర్రు ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-క్రోసూరు

మండలంలోని బాలేమర్రు ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మండల ఎంఇఒ జి. యేసురత్నం పాల్గొన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు బాగు న్నాయని, పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుని పోస్ట్ కూడా మంజూరైనట్లు చెప్పారు. గ్రామంలో పిల్లలను పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులను కోరారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వర్క్‌షాప్



వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-నరసరావుపేట

జిల్లాలో నమోదైన 27 వేల మంది 10 నుండి 19 ఏళ్ల వయసు గల కిశోర బాలికల వివరాలను సమగ్రంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 8 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10 నుంచి 19 ఏళ్ల వయస్సు గల కిశోర బాలికలు 63,666 మంది ఉన్నారని, అం దులో 11,286 మంది ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను వాడుతున్నట్లు చెప్పారు. 244 మంది పిల్లలు ఫ్యామిలీ డాక్టర్ ఆధ్వర్యంలో ఉన్నారన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో 12,699 మంది ఉన్నారని వారిలో 1540 మంది ఐఎఫ్ఎ టాబ్లెట్లు వాడుతున్నారని 412 మంది పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటున్నట్లు చెప్పారు.

పాఠశాలలకు సెలవులు ప్రకటించినందున రక్తహీనత ఉన్న బాలికలకు ఐఎఫ్ఎ టాబ్లెట్లు సకాలంలో అందేలా, ఆ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేసే విధంగా సంబంధిత శాఖా ధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణిలలో పౌష్టికాహారం అందరికీ అందిం చేలా చర్యలు తీసుకోవా లని అన్నారు. ఎఎన్ఎం ఎపి హెల్త్ యాప్ లో ఎప్పటి కప్పుడు వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. రక్తహీనత ఉన్న పిల్లలు, గర్భిణిల వివరాలను సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖలు సమ న్వయంతో పనిచేసి వివరాలను సక్రమంగా ఆన్‌లైన్‌లో ఉంచాలని, వివరాల సేకరణలో వ్యత్యాసం లేకుండా చూడాలన్నారు. పలు మొబైల్ యాప్‌లను ఎఎన్ఎంల ద్వారా పరి శీలించారు. రానున్న సమీక్ష సమావేశం నాటికి యాప్‌లలో సమస్యలు ఉన్నట్లయితే పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరి ష్కరించనున్నట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయులు, ఎఎన్ఎంలు సమ న్వయంతో పని చేసి పిల్లలకు ఐఎఫ్ఎస్‌సి ట్యాబ్లెట్లు అందేలా చూడాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల విషయంలో అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, మండల పరిధిలో ఎంపిడిఒలు విధిగా పర్యవేక్షించుకోవాలని సూచించారు. కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినా యకం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జి.శోభారాణి, జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్, ఐసిడిఎస్ పిడి అరుణ, పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులు..వర్షం

ప్రజాశక్తి- మాచర్ల

మాచర్ల పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది సుమారు గంటపాటు గాలి దుమారంతో పాటు వర్షం కురవడంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వర్షానికి తడిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పై ఉన్న పిట్టగోడ కూలాయి. లేడీస్ బాత్రూం పైకప్పు రేకులు పగిలిపోయాయి సమయానికి బాత్రూంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదుఈదురు గాలులు వర్షానికి విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు



పగిలిపోయిన మాచర్లలోని ఆర్టీసీ బస్టాండ్ లోని బాత్రూం పైకప్పు రేకులు

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని అమీన్ సాహెబ్ పాలెంలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల పాటు ఉరుములు మెరుపులతో బారి వర్షం కురిసింది. నాదెండ్ల మండలం, చిలకలూరిపేట రూరల్ మండలంలో కూడా ఉరుములు మెరుపులతో భారి వర్షం కురిసింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిర్చి కల్లాల్లోని కాయలు తాలు కాయలయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణ చంద్రరావు డిమాండ్ చేశారు.

డిగ్రీతో ప్రభుత్వ ఉద్యోగంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న అకాడమీ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర. పక్కన ప్రముఖ ఫ్యాకల్టీ (ఢిల్లీ) యోగేందర్ కుమార్ శర్మ

ప్రజాశక్తి-నరసరావుపేట

డిగ్రీ విద్యార్హతతో తమ అకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీ స్థాయి ఫ్యాకల్టీలతో నిర్వహించే ప్రత్యేక తరగతులతో ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని శ్రీ హరిణి ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర అన్నారు. స్థానిక సాయినగర్ 2వ లైన్ లోని తమ అకాడమీలో ఆదివారం ఏర్పాటు చేసిన చేసిన విలేకరుల సమా వేశంలో నరేంద్ర మాట్లా డుతూ తమ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు పల్నాడు రోడ్డులోని ఎస్.ఎస్.ఎ న్ కళాశాల ఆడి టోరియంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యా ర్థినీ విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ శివ శంకర్, ఢిల్లీకి చెందిన ప్రముఖ ఇండియన్ ఎకనామి ఫ్యాకల్టీ యోగేందర్ కుమార్ శర్మ ముఖ్య అతి థులుగా హాజరై దిశా నిర్దేశం చేస్తారని చెప్పారు. ఇప్పటికే తమ అకాడమీ ఆధ్వర్యంలో ఎంతో విద్యార్థులు ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ రంగాలలో ఉన్నత స్థాయి కొలువులో కొనసాగుతు న్నారని పేర్కొన్నారు.

మహాకవి శ్రీశ్రీకు నివాళి

ప్రజాశక్తి-నరసరావుపేట

స్థానిక ప్రకాష్ నగర్ లోని లిమ్రా ఇనిస్టిట్యూట్ లో అంతర్జాతీయ సాహిత్య సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ 113వ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ మాట్లాడుతూ శ్రీశ్రీ స్ఫూర్తితో సాహిత్యం, కళలను యువ కళాకారులు ప్రోత్సహించాలని చెప్పారు. గుర్రం జాషువా అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ స్థాపించిన శ్రీశ్రీ కళా వేదిక ద్వారా ఇప్పటివరకు 117 జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు ,40 రంగస్థల కళా ప్రదర్శనలు -30 పుస్తక ప్రచురణలు ,40



సాహిత్య సదస్సులు నిర్వహించి ప్రపంచ రికార్డులు సాధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లిమ్రా ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ షేక్ కరిముల్లా, బెస్ట్ స్కూల్ డైరెక్టర్ డి శ్రీనివాసరావు, జిల్లా యూత్ అధ్యక్షురాలు పటాన్ కరిష్మా, అమర్, సఫినిసా, వినోద్, జీవరత్నం, దేవకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ అక్రిడేషన్లకు ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-నరసరావుపేట

2023-2024 ఏడాదికి గాను పల్నాడు జిల్లాలోని పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేందుకు సోమవారం నుండి ఆన్లైన్ లో నమోదుకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలోతెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల కాలపరిమితితో జిల్లాలోని జర్నలిస్ట్ లకు అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు 38 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్) డిపార్ట్మెంట్ తేది. 30.03.2023 జారీ మేరకు ఆన్ లైన్ లో దరఖాస్తు నిమిత్తం www.ipr.ap.gov.in వెబ్ సైట్ అందుబాటులో వుందని , సదరు జి.ఓ. మేరకు జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, అవసరమైన డాక్యుమెంట్లు పిడిఎఫ్ ఫార్మాట్ లో అలాగే పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , దరఖాస్తుదారు సంతకం ఫోటో ఫార్మాట్ లో ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, అనతరం అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లు , డౌన్ లోడ్ చేసిన అప్లికేషన్ 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు మే నెల 10 వ తేదీ లోపల జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పల్నాడు నందు అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

ముత్తు మారియమ్మన్ తిరునాళ్ళ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మండలంలోని కంకణాలపల్లి పంచాయతి పరిధిలోని వావిలాలనగర్ లో శ్రీ ముత్తు మారియమ్మన్ తిరునాళ్ళ మహోత్సవాన్ని తమిళులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలకావడి, పరవ కావడి, పాల కావడిలతో మొక్కుబడులు తీర్చుకున్నారు. వెన్నాదేవి సబ్ స్టేషన్ వద్ద ఉన్న బావి వద్ద నుండి దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్ళారు. ఈ సం దర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరునాళ్ళ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివ పెరుమాళ్, రమేష్ బాలసుబ్రహ్మణ్యం, గ్రామ పెద్దలు ధన్ పాల్, మోహన్ సోలనంబీ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మండలంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాగన్నకుంట, రైల్వేస్టేషన్, వడ్డవల్లి ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు.

'వైసిపి నేతలు అక్రమాలు'

ప్రజాశక్తి-నరసరావుపేట

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలు,దౌర్జన్య కాండతో దోచుకొని దాచుకోవడంలో వైసీపీ నేతలు మునిగి తేలుతున్నారని టిడిపి నియోజకవర్గ భాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు విమర్శించారు.

నేడు 'స్పందన'

ప్రజాశక్తి-నాదెండ్ల

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నాదెండ్ల తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ జరుగుతుంది అయితే ఏ సచివాలయం నుండి ఎక్కువ సమస్యలు వస్తాయో ఆ సచివాలయం నుండే సోమవారం మండల స్థాయి అధికారులు గ్రీవెన్స్ హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చి ఉన్నారు కావున నాదెండ్ల మండల పరిధిలో రేపు సోమవారం కొత్త సచివాలయంలో గ్రీవెన్స్ జరుగనున్నట్లు తాసిల్దార్ ఏవి రమణ తెలిపారు

గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల పరిధిలోని కావూరు గ్రామ సచివాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ జి.సుజాత తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది హాజరు కానున్నారు.

ప్రమాదాల చెరువు..పట్టించుకునే వారే కరువు!


రక్షణ వలయం లేకుండా ప్రమాదాలకు నిలయంగా ఉన్న యర్రబాలెం నల్లచెరువు

- ప్రాణాలు పోతున్నా చర్యలు శూన్యం
- శిథిలావస్థకు చేరిన రోడ్లు
- ఆక్రమణలతో కుంచించుకు పోతున్న నల్లచెరువు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం గ్రామంలోని సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నల్లచెరువు ఒక వైపు ఆక్రమణలకు గురవుతూ..మరో వైపు ప్రమాదాలకు నిలయంగా మారింది.ప్రజా ప్రయోజనాల సంగతేమో కానీ ప్రజల ప్రాణాలు గాల్లో కలవటానికి కేరాఫ్‌గా మారుతోంది. ఈ చెరువు వైపు నుండే సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు అమరావతికి ప్రజలు, వాహనదారులు నిత్యం పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. చెరువుకు రక్షణ వలయం లేకపోవడంతో ఇటుగా ప్రయాణం తీవ్ర భయాందోళనను కలిగిస్తుంది. ప్రాణాలు పోతున్నా అధికారుల, ప్రజా ప్రతినిధులు ఎవ్వరూ పట్టించుకునే వారే లేరు.

గత ఏడాది జనవరిలో తుళ్లూరు నుండి కారులో వస్తున్న నలుగురు యువకులు ప్రమాదవశాత్తు ఈ చెరువులో పడి గల్లంతైన దుర్ఘటన చోటుచేసుకుంది. తరచూ ఈ తరహా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నా చెరువు చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోకపోవడం ఆందోళనను తీవ్రతరం చేస్తోంది. చెరువు కోతకు గురవటం వల్ల ఆ ప్రభావం రహదారిపై పడుతుంది. దీనివల్ల రహదారి క్రింద ఉన్న మట్టి కోతకు గురై సర్కారు రోడ్డు ధ్వంసం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే రహదారి శిథిలావస్థకు చేరింది. భవిష్యత్తులో చెరువుకు గండి పడే ప్రమాదం లేకపోలేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. చెరువు కమిటీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది.


కోతకు గురౌవుతున్న రోడ్డు

చెరువుకు మరమ్మతులు, రక్షణ వలయం వంటి చేయడం లేదు. ఎవరి ప్రాణాలు పోతే మాకేంటి మా ఆదాయం మాకు వస్తోంది అన్న నిర్లక్ష్య ధోరణిలో కమిటీ ఉందన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. చెరువలో చేపల నుండి వచ్చే ఆదాయాన్ని సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేదు. ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో నల్లచెరువు ఉన్నప్పటికీ రోడ్డు కోతకు గురవుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న కమిటీ పై చర్యలు తీసుకోకపోవడం వల్లనే సమస్య పెచ్చు మీరిందన్న వాదన వినిపిస్తోంది. ఫలితంగా ప్రజలు భారీ ఎత్తున మూల్యం చెల్లించాల్సి వస్తుంది.

ప్రతి రెండేళ్లకోసారి..వేలం పాట

గత కొన్నేళ్లుగా నల్ల చెరువు అభివృద్ధి కమిటీని స్థాపించిన కొందరు పెద్దలు ప్రతి రెండేళ్లకు ఒకసారి చెరువులో చేపల పెంచుకునే హక్కుకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తూ... వచ్చిన ఆదాయాన్ని పలు దేవాలయాల అభివృద్ధి పేరుతో ఏటా ఖర్చులు చేస్తూ మిగిలిన నిధులను ఎవరికి వారు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు లేకపోలేదు. అసలు చెరువు చేపల పాట ఆదాయాన్ని దేవాలయాలకు ఖర్చు చేయాల్సిన అవసరం ఏమిటో అంతు బట్టడం లేదు. దేవాదాయ శాఖ అధికారుల వద్ద నిధులు లేవా? యర్రబాలెంలోని శివాలయం, వేణు గోపాల్ స్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలకు దాదాపు 40ఎకరాల భూములున్నాయి. సీఆర్డీఏ ప్రతి ఏడాది ఎకరాకు రూ.75వేల కౌలు చెల్లిస్తుంది. మరి ఆ డబ్బులు దేవాలయాల అభివృద్ధికి ఖర్చు చేసుకోవచ్చు కదా అంటూ పలువురు విమర్శిస్తున్నారు.

ఆదాయం ఉన్నా అభివృద్ధి శూన్యం

చేపల పాట ద్వారా వచ్చే ఆదాయంతో చెరువు చుట్టూ రిటైనింగ్ వాల్, వాకింగ్ ట్రాక్‌తో పాటు సామాజిక అవసరాలకు వినియోగించుకోవచ్చు. కానీ నల్ల చెరువు అభివృద్ధి కమిటీ పేరుతో ఎవరికి వారు పానకం-వడపప్పు ప్రసాదాల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారే తప్ప అబివృద్ధి ఏ మాత్రం చేయలేదు. చెరువు స్థలాన్ని విద్యుత్ సబ్ స్టేషన్‌కు కేటాయించిన గతంలో చెరువు కమిటీ సభ్యులు షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుకు కూడా బహిరంగ వేలం పాట నిర్వహించి సుమారు రూ.5లక్షలను వసూలు చేయడం విశేషం. ఇక శిథిలావస్థకు పంచాయతీ భవనాన్ని చెరువు అబివృద్ధి కమిటీ వారు స్వాధీనం చేసుకొని అందులో దుకాణాలు నిర్మించి నెలనెలా సుమారు రూ. 15వేల అద్దెల ఆదాయాన్ని జేబుల్లో వేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక చెరువు కమిటీకి చెందిన సుమారు రూ.25లక్షలను గతంలో కమిటీలో పనిచేసిన ఓ వ్యక్తికి అప్పగించగా... ప్రస్తుత కమిటీ సభ్యులు అడుగుతున్నా సరిగా సమాధానం కూడా చెప్పడం లేదని పలువురు వాపోతున్నారు. ఏది ఏమైనా చెరువును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో పాటు నల్లచెరువు అభివృద్ధి కమిటీ స్వాధీనంలో ఉన్న పాత పంచాయతీకి చెందిన స్థలంలో దుకాణాలు కూడా ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని చెరువును ప్రభుత్వమే అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి : సిపిఎం

యర్రబాలెం ఊరు బయట ఉన్న నల్లచెరువు వద్ద రోడ్డు కోతకు గురై ప్రమాద ఘంటికలు మోగిస్తున్నా, ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, యర్రబాలెం గ్రామ కార్యదర్శి అత్తలూరి వీర వెంకయ్యలు ఆదివారం ఒక ప్రకటన తెలిపారు.నిత్యం రద్దీగా ఉండే రాజధాని రహదారి కోతకు గురికావడం, గత ఏడాది ఇదే నల్లచెరువులోకి కారు దూసుకు వెళ్లి నలుగురు దుర్మరణం చెందటం, పలువురు ప్రయాణికులు ప్రమాదానికి గురై గాయాల పాలవటం చూస్తూ కూడా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ఏమాత్రం సరైంది కాదని వారన్నారు. మరో ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని వారు కోరారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నల్లచెరువు వద్ద కోతకు గురైన రోడ్డు విషయంలో జోక్యం చేసుకొని, అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించేందుకు కృషి చేయాల్సిందిగా వారు కోరారు. చెరువు చుట్టూ సుందరీకరణ చేస్తారని ఎదురుచూస్తున్న నేపథ్యంలో..సుందరీకరణ సంగతేమో కానీ , ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోగొట్టుకోక ముందే రోడ్డు మరమ్మతులు వెంటనే చేయించాలని వారు కోరారు.

చెరువుకు రక్షణ ఏర్పాటు చేయాలని జనసేన నిరసన

యర్రబాలెం చెరువుకు రక్షణ వలయం ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని డిమాండ్ చేస్తూ జనసేన ఆధ్వర్యం లో ఆదివారం నిరసన చేపట్టారు. చెరువు వద్ద రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన గ్రామ అధ్యక్షులు కె సుందరయ్య మాట్లాడుతూ మంగళగిరి మండలం, యర్రబాలెం గ్రామంలోని చెరువులో నీటి మట్టం పెరిగి చెరువు పక్కనే ఉన్న రోడ్డు కోతకు గురౌతుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకొనే పరిస్థితి లేదని అందుకే ఆందోళన చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి శివ నాగేంద్రం, రావి రాము, నవీన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్:మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం శివాలయం ఎదుట స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాట ుచేసిన వేసవి చలివేంద్రంలో ఆదివారం దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యర్రబాలెంకు చెందిన గొల్లపూడి మోహనరావు జ్ఞాపకార్థం కుమారుడు, నగర పాలక సంస్థ వర్క్ ఇన్‌స్పెక్టర్ గొల్లపూడి గోపిరాజు, రేమిణిశెట్టి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు, ఇస్రో ఉద్యోగి రేమిణి శెట్టి కోటేశ్వరరావులు బాటసారులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమవరపు వెంకట్రావు, లేళ్ల నరసింహారావు, మక్కే కిరణ్, గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు జిల్లా కోర్టు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి -మంగళగిరి:మంగళగిరి కోర్టుల ప్రాంగణంలో సుమారు రూ.30 లక్షల కార్పొరేషన్ నిధులతో అదనపు జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులు జరుగుతున్న పనులను ఆదివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా కోర్టు భవనాల్లో జరుగుతున్న మరమ్మతుల పనులను పరిశీలించారు. త్వరగా తన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నగర పరిధిలో జరుగుతున్న స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింగ్ నిర్మాణ పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలిసి పరిశీలించారు. త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఇంజనీర్ ఎస్ఎస్ కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


కన్నా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నరేంద్ర కుమార్

దేవస్థానం వద్ద అన్నదానం

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్ :పొన్నూరు పట్టణం ఆలూరు రోడ్డులోని బ్రహ్మంగారి దేవస్థాన వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమారు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు ఫణిదపు నాగశ్రీనివాసరావు, పొన్నూరు పట్టణ , నిడుబ్రోలు పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్,జె. సుధీర్ మాజీ కౌన్సిలర్,టి.లక్ష్మి నారాయణ చౌదరి, ఎద్దు సోంబాబు, ఎస్ .సుధీర్, టి.రవి, శ్రీను పాల్గొన్నారు.

కన్నా కుటుంబ సభ్యులకు పరామర్శ


పట్టణంలోని నిడుబ్రోలు 13వ వార్డుకు చెందిన నక్కల క్రాంత్ కుమార్ (కన్నా) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు దూళిపాలా నరేంద్ర కుమార్ ఆదివారం క్రాంతి కుమార్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలు తెలుసుకుని విచారణ వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నేటి నుంచి విరామ బైబిల్ పాఠశాల తరగతులు

ప్రజాశక్తి -మంగళగిరి:మంగళగిరి క్రోసూరువారి తోట పత్మాసు ప్రార్థనా మందిరంలో మే ఒకటో తేదీ నుంచి చర్చి ఆధ్వర్యంలో వేసవి విరామ బైబిల్ పాఠశాల తరగతులు ప్రారంభమవుతాయని పాస్టర్ విక్టర్ తిమోతి, సంఘ పెద్ద శేషుబాబు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 7:30 నుంచి 10 30 నిమిషాల వరకు శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. పరిసర గ్రామాలకు చెందిన 5-20 ఏళ్ల వయస్సు ఉన్న 1500 మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతారన్నారు. కేజీ, జూనియర్, సీనియర్ మూడు విభాగాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటు బైబిల్ శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్‌ను ఉచితంగా అందజేస్తాన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:ఎంటిఎంసి పరిధిలోని మెల్లెంపూడి లో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, మోడరన్ డెంటల్ కేర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ సుమారు 52 మందికి, పంటి సంబంధిత సమస్యలతో ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మోడరన్ డెంటల్ కేర్ వైద్యులు డాక్టర్ జయ శ్రీ మాట్లాడుతూ పంటి సమస్యలు నిర్లక్ష్యం చేయొద్దని, ముందుగానే గుర్తించి వైద్య సేవలు తీసుకుంటే పళ్ళు ఆరోగ్యంగా ఉంటాయని ఆమె అన్నారు. ఈ


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు జయశ్రీ

కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి గ్రామ వికాస ప్రాజెక్టు చైర్మన్ చంద్ర ఓబులారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శంకర శెట్టి రమేష్, ఆర్ సి సి సభ్యులు రాజారామిరెడ్డి, మోడ్రన్ డెంటల్ కేర్ వైద్యులు డాక్టర్ హరిప్రియ, మాజీ ఎంపీటీసీ ఈ. శేఖర్, పున్నారెడ్డి, నాని, షేక్ సుల్తానా పాల్గొన్నారు.



చెక్కబల్ల బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:ఎంటిఎంసీ పరిధిలోని మెల్లెంపూడిలో చిరు వ్యాపారులు ఇంకుర్తి ఉషారాణి, షేక్ గాలిబుకు మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి సహకారంతో వైసిపి నాయకులు ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. తాము చిరు వ్యాపారం చేసుకునేందుకు చెక్కబల్ల బండ్లు కావాలని స్థానిక నాయకులు ద్వారా ఎమ్మెల్యే ఆర్కేని సహాయం కోరగా బండ్లు అందజేసినట్లు వైసిపి గ్రామ అధ్యక్షులు బి. రాజారామిరెడ్డి తెలిపారు. గ్రామ నాయకులు ఆళ్ల వెంకటప్ప రెడ్డి, శేఖర్, పున్నారెడ్డి, రామకృష్ణారెడ్డి, షేర్ ఖాన్, అలంబుడే, శివశంకర్‌రెడ్డి, భాష, రాములు పాల్గొన్నారు


సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్

సుబ్బారావు మృతికి పలువురు నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు:తుళ్లూరు వైసిపి మాజీ అధ్యక్షులు బత్తుల కిషోర్ తండ్రి సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. ఆదివారం సుబ్బారావు సంస్మరణ కార్యక్రమంలో సుబ్బారావు చిత్ర పటానికి ఎమ్మెల్సీ లు డొక్కా మాణిక్య వరప్రసాద్,మర్రి రాజశేఖర్,బాపట్ల ఎంపి నందిగం సురేష్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, నాయుడు నాగేశ్వరరావు, కె.చిన వెంకటేశ్వర్లు, షరీఫ్, కొప్పుల శేషగిరిరావు, తోకల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డిఎల్ఎస్ఎ కార్యదర్శిగా చంద్రమౌళీశ్వరి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్



జిల్లా న్యాయసేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) కార్యదర్శిగా జి.చంద్రమౌళీశ్వరి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం నుంచి బదిలీపై వచ్చిన ఆమె గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎ.అనిత నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అభినందనలు తెలిపారు.